**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.02.11.2018.**

## <u>సైకిల్ దొంగతనానికి పాల్పడిన కేసులో ఇద్దరు నిందితులకు జైలు శిక్ష</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.420/2018 సెక్షన్ 379 ఐ.పి.సి.** కేసులో నిందితులైన విజయవాడ, పెనమలూరు మండలం, కానూరు గ్రామానికి చెందిన 1) షేక్ బాజీ(20), 2) షేక్ సుబానీ(20)పై ది.02.11.2018న 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితులకు మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, పటమటకు చెందిన మండవ నారాయణరావు అను అతనికి ఉన్నటువంటి హీరో సైకిల్‌ను ది.14.06.2018వ తేది రాత్రి 10 గంటల సమయంలో తన సైకిల్‌ను ఇంటి ముందు పార్క్ చేసి తిరిగి మరుసటి రోజు వారి సైకిల్‌ను చూడగా పై నిందితులిద్దరు హీరో సైకిల్‌ను దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన దొంగతనంపై మండవ నారాయణరవు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీస్‌స్టేషన్ హెచ్.సి శ్రీ మురళీకృష్ణ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సిసిఎస్ పోలీసు వారికి పంపడం జరిగింది. సిసిఎస్ ఎస్.ఐ శ్రీ వై.ఎస్.రమేష్ గారు దర్యాప్తులో భాగంగా నిందితులైన విజయవాడ, పెనమలూరు మండలం, కానూరు గ్రామానికి చెందిన 1) షేక్ బాజీ(20), 2) షేక్ సుబానీ(20)లను, ది.28.07.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

విజయవాడ, పెనమలూరు మండలం, కానూరు గ్రామానికి చెందిన 1) షేక్ బాజీ(20), 2) షేక్ సుబానీ(20)లు ఇద్దరు నేరం చేసినట్లు కోర్టులో ఒప్పుకున్నందున, 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి యు.ఇందిరాప్రియదర్శిని గారు, ఈ రోజు అనగా ది.02.11.2018న నిందితులకు మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---